# జీవితంలో

**జలజశ్రీ**

**స్వర్గానికి** నిచ్చెన పడుతుందని
స్వప్నాలుకంటూ జీవించకు!

సిగరెట్టు కాల్చిన పొగ
రాకెట్టులా వదులుతూ,
గాలిగోపురాలు నిర్మిస్తే
కూలిపోక తప్పదు సుమా!

భవిష్యత్తులోనైనా
భవితవ్యం ఉందా అని,
అరచేతి రేఖలు గాలించి,
ఆవందిస్తావెందుకు?

వారపత్రికల నిత్యం
వారఫలం చూడనేల?
భవిష్యత్తు చెప్పు జోషి
భువి మనవలె ఒక మనిషే!

సుఖ దుఃఖమ్ముల జంటలు
వెలుగు నీడలే సుమ్మీ.
మంచి చెడ్డలెన్ని అయిన
ఒక్క తల్లి బిడ్డలె గద!

ప్రేమించకున్న మానె
ద్వేషించడం మానుకో.
మంచి చేయకున్న మానె
వంచన తలపెట్టబోకు!

ఉదధి ఉప్పొంగడం చూసి
ఉద్రేకం పొందబోకు.
పేదవాడి ఎద కోపం
పెదవులకే చేటు తెచ్చు.

ఈ అనంత విశ్వంలో
నీకన్న శ్రీమంతుడెవ్వడు?
నీ కన్నీటి మంచి ముత్యాలు
ఖరీదుచేసే మను డెవ్వడు?

పల్లేరుగాయల జీవితపు ముళ్ళబాటలో
మల్లెలు మొల్లలు పరుచుకొని హాయిగాజీవించు! *

**వార్తలు** మొదలు పెట్టింది మంగమ్మ కాబట్టి ఖచ్చితంగా ఏడయిందని చెప్పచ్చు. చీకట్లో సుతారంగా పడుకొని, ఒళ్ళు విరుచుకొంటూన్న అందమైన ఆడదానిలా అబిడ్స్ మెరుస్తూంది. ఒకటో తారీఖు కనక పాంటుజేబుల్లోని నోట్ల బుగ్గల్ని చాటుగా చేతులతో నిమురుతూ హుషారుగా అడుగేస్తున్నారు ఆఫీసు గుమాస్తాలు. డబ్బుగలవారి విందులో తల దాచేసిన పేదవాడిలా చీకటి ఎక్కడో ఇరుక్కుంది. మూలమీది దుకాణంలో అందాల్ని రాసిపోసుకున్న చేమంతులు సొగసు కోల్పోతున్నాయి.

పాల నురుగులాంటి నియాన్ లైట్ల వెలుతురుతో తడుస్తూన్న షాపులు సిల్కుచీరల గరగరలతో నిండిపోతున్నాయి. బెల్లులతోబాటు బాజు బాజో అంటూ రోడ్డుమీద రిక్షాలు పరుగులు తీస్తున్నాయి. లంచ్ హోం ముందు రెండాకులు నాలుగు వక్కలతో సాదా పాన్‌లు మాయమైపోతున్నాయి. ముందుకాలపు మ్యూజియాలకోసం అంతఃపురాల్లో బురఖాలు వదిలేసిన అంగనామణులు అలవోకగా కదిలి వస్తున్నారు, షాపింగులకోసం.

స్వీట్ హోమ్‌లోని పళ్లాలు వెనక అద్దాలతో మౌనం చేస్తున్నాయి. జమ్రుద్ మహల్ దగ్గిర పోస్టర్ మీది సోఫియా లారెన్సు బుగ్గ వేలితో రాస్తున్నాడు భక్తుడు. షో కేసులో చీర చూసి కొనుక్కోలేక నీళ్లుగారి పోతూంది పనిచేసే పిల్ల. ఈదురుగాలి పేట్రేగి దారిన పోతూన్న నల్ల దొరసాని హార్స్ టెయిల్ ఆడిస్తూంది.

అలస్యంగా ఇంటికి బయలుదేరిన హైస్కూలు పిల్ల పుస్తకాలతో వక్షాన్ని మూసుకొని డాన్సు మాస్టారులా అడుగేస్తూంది. మోకాళ్లను బిగదీస్తున్న పొడుగాటి రోజారంగు గౌను ఒంటి వంకల్ని లెక్కపెడుతూంది. భుజాలమీదుగా వచ్చిన రెండు జడలు కంఠాన్ని కావిలించుకుంటున్నాయి. నెక్‌లేసులా వెనక్కు వింగబడింది పలచటి వచ్చవోణీ.

హైహీలు శాండిల్సు పేవ్‌మెంట్ చివర ఆగిపోయాయి. విశాలమైన కళ్లు అటు ఇటు తిప్పి రోడ్డు దాటాలని అడుగులో అడుగు వేసింది. ఇంకో నాలుగడుగులు వేస్తే అవతలికి వెళ్లిపోయేదే, పాడైన ఆ సైకిల్ రాకపోతే. దానిమీది జలాయి వెధవ బెల్ మోగిస్తూ ముందు చక్రాన్ని అటు ఇటు కదిలించాడు. తప్పుకోబోయి వంపులు తిరిగింది పిల్ల. ఆ సందులో చేతిలోని పుస్తకాలమీద తళతళ మెరుస్తూన్న టిఫిన్‌బాక్సు జారి కిందపడింది.

స్టెయిన్‌లెస్ స్టీలు బాక్సు నల్లటి రోడ్డుమీద పడిపోయిన మల్లెచెండులా మెరుస్తూంది. చందమామ ఎరుగని హైదరాబాదువాసి అదే చందమామ అనుకొన్నాడు. బాక్సుతోపాటు అందమైన ఆ పిల్లకూడా అట్లాగే నిలబడిపోయింది.

ఆ పిల్లపేరు మనకు తెలియదు. హైస్కూలు పిల్లలకు చాలా పేర్లుంటాయి. అయితే నీరద కావచ్చు, లేకపోతే నిర్మల కావచ్చు. పేరు ఏదైతేనేం? టిఫిన్ బాక్సు కొనుక్కొని సరిగ్గా మూడు రోజులు కాలేదు. తల్లిని ఏడిపించి పది కొట్లు గాలించి సంపాదించిన బాపతది. వంగి తీసుకోవటానికి నామోషీలేదు కానీ

**పొరపాటున ఎప్పుడో ... పప్పులో కాలు వెయ్యనివారు ... అరుదుగా ఉంటారు. వేసిన కాలు ... కొనడం సులభం కాదు. ఇది అందరి ... విదితమే. కాని అలాంటి వారిని చూ... మాత్రం అందరికీ నవ్వుబుద్ధి.**

తొడుక్కున్న గౌను నడుము వంచనీయదు. ... మీద పిగిలినా పిగలవచ్చు. ఎట్లా దాన్ని తీసుకోవటం? అది లేకుండా తాను ఇంటికి వెళ్లలేదు.

**భీత** హరిణంలా బెదిరిపోయిందాపిల్ల. అందమైన ముఖాన్ని చుట్టూ తిప్పింది. అంతకంటే అందమైన కనులతో నాలుగు మూలలూ తిలకించింది. అది మహా పట్నమాయె. ఎవరి గొడవ వారిది. ఆ పిల్ల బాధ గమనించే దెవరు?

హైస్కూలమ్మాయికి ఏం తోచలేదు. 'ఎవరినైనా తీసి ఇయ్యమందామా' అనుకుంది. ఒక్కసారిగా సిగ్గుతో కుంచించుకుపోయింది. "నీవే తీసుకోరాదా అమ్మాయ్. అంతనీటా?" అంటే జవాబేం చెబుతుంది? గులాబీరంగద్దుకున్న బుగ్గలు ఎరుపెక్కాయి. తాను ఎవరినీ అడగలేదు. తాను వంగక, పరాకరు ఇయ్యక అది ఎట్లా తన చేతిలోనికి వస్తుంది? ఈ కష్టకాలంలో ఆదుకునే సహాయశీలి ఎవరు?

నిస్సహాయంగా నిలబడి దారినిపోయే ప్రతి ఒక్కర్ని పలకరించినట్లు చూసింది, ఎవరైనా తన పరిస్థితి చూడరా, సహాయం చెయ్యరా అని.

ఆ అమ్మాయి కంటికి దగ్గరలోనే పుస్తకాలషాపు ముందు తాను వరించవలసింది ఎవాన్సనా? మొనేవియానా? అంటూ తికమకపడి పోతున్నాడో స్టూడెంట్. రెండు జడలు వేసుకున్నఅమ్మాయి ఇంగ్లీషు పాఠ్య నియం రేటు అడుగుతూంది. మూల కొట్లో కొ... పొట్లంలో లణిగిన చామంతుల్ని వాసన చూస్తూ నడుస్తున్నాడో ఎల్డీసీ. స్కూటర్ వెనక కూర్చొని పోతూన్న పార్శీ అమ్మాయి చలిగాలి ... ప్రియుడి పొట్ట చుట్టూ చెయ్యివేసి దగ్గిరికి లాక్కుంటూంది. తనుకూడా పెళ్లి అయిన తరువాత ప్రతి రోజూ అట్లానే పోతానని ఊహించుకుంటూందా అమ్మాయి.

కూల్ డ్రింకు షాపువాడు సబ్జాలు ... తన కసి అంతా సోడామీద చూపించి ... లోకంలో పడేశాడు. లంచ్‌హోంలో తిని తాగి తేకుతూన్నట్లు నడుస్తూ మూతి తుడుచుకుంటూన్నాడో బెర్లిన్‌స్లాక్. తనకుకూడా ఆకలి వేస్తూంది. 'ఎవరైనా బాక్సుతీసి ఇస్తే బాగుణ్ను, తొందరగా ఇంటికి పోవచ్చు' అనుకుంది.

మీసాంపోతు ఒకడు రిక్షాలో పోతూ లంక పొగాకు చుట్టతీసి చప్పెడు ఉమ్మేశాడు. ... కొత్తొంచి

**ఆలపాటి లక్ష్మీనరసింహారావు**




# పావుగంట సంస్కృతి

. స్టే వాస ,లు పీలుస్తూ పెట్టేవాళ్లు లేక సోట్లో పిశ్గాలరుతూ చస్తున్నాడో బిచ్చగాడు. 'వాడు ఇటు వైపు చూస్తే బాగుండును, బొక్కు తీసుకొని పోవచ్చు' ౖ ంకుంది. ఆమె అట్లా అనుకోవటం, వాడు అక్కడి ుండి నీరసంగా కదిలి వెళ్లిపోవటం ఒక్కసారే జరి గాయి. 'వెధవ! అయుకేసి పోక ఇటు ఎస్తేనేం' అంటూ ఉసూరు మందా వయస్సు ప్రాణం.

బంగారం కొట్లో వెండి సామాను మెరుస్తూంది. పద్నాలుగు కారట్లు కొనేవారు లేక బావురు మంటూంది పాపు. ట్రీవిషన్ నుండి బ్రాందీ తేసువుతో బయట ఎద్దులడు కసిగా సిగరెట్టు ఒక్క దమ్ములో పీల్చేయాలని ుస్తున్నాడు. వాడు కూడా తన తండ్రిలాగే యూడీసీ ఉద్యోగం వెలగబెడుతూంటాడు. 'ఈరోజు ఒకటి కదూ: ఆ వెధవ బ్రాందీ కోసం తన తండ్రి కనీసం పాలు తగలేస్తాడు. అమ్మ దగ్గిరికి వచ్చి ఆసుముఖం పెడతాడు.' తండ్రి మాటలు జ్ఞాపకం చేసుకోసాగింది.

నడి వయస్సువాడెవడో పెళ్లాం నడుం చుట్టూ చెయ్యివేసి పిరుదులమీద వేళ్లతో వాయిస్తూ ఆమె దృష్టిని ఆకర్షించాడు. తల నెరిసిన ఆయన పెళ్లాం కళ్లింత చేసుకొని మూతితోపాటు చేతుల్ని తిప్పుతూ మొగుడితో నడిచిపోతూంది. వాళ్ల కీ లోకం ధ్యాస లేదు. ఎవరే మనుకున్నా తమకేం సంబంధం లేదన్నట్లు పోతు న్నారు. వయస్సులోకి అప్పుడే అడుగుపెట్టిన ఆ పిల్ల వాళ్ళను చూసి సిగ్గుపడింది. తన తెలుగు పుస్తకంలోని విషయం జ్ఞాపకం వచ్చి, 'దేవలోకంలో ఇటువంటి వాళ్లుంటారట! అక్కడ ముసలితనం లేదు!' అంటూ గొణుక్కుంది. వాళ్లు తనవేపు చూడలేదు. చూసినా పట్టించుకునే బాపతుగా కనపళ్లేదు.

ఎవరో ఇద్దరు స్నేహితులు కాబోలు, భుజం భుజం రాసుకుంటూ అటుకేసే వస్తున్నారు. ఆమె ఆశ పడింది, ఏమైనా అక్కరకొస్తారేమోనని.

"సాగర్‌లో విఠలాచార్య స్టంటు. పాలెస్‌లో వైజయంతిమాల. జమ్రుద్‌లో సోఫియా లొరేన్. థర్డ్ షో ఏమంటావురా?'' అంటున్నాడు ఒకడు.

"ఉల్లిగడ్డ బోండాలో ఏ విటమిను ఉందో? వాసాలా వడలో ఉందో? అంటూ సందేహంలో పడ్డాడు నీలాంటి వాడే."

రెండోవాడి మాటలు దూరం పోతూ ఆ పిల్లకు నవ్వు తెప్పించాయి. కానీ, తా నిప్పుడు నవ్వలేక పోతూంది. రోడ్డుమీద పడున్న టిఫిన్ బాక్సుకేసి విచారంగా చూసింది. తన అసహాయతకు తిట్టుకుంది.

ఎనిమిదో నంబరు డబుల్‌డెక్ జనాన్ని ప్రసవించి బయల్దేరింది. బస్సులోంచి దిగినవాడు పర్స్ పోయిందంటూ పరుగు లంకించుకున్నాడు. వాడి గోడు వాడిదే. విన్నవాళ్లు ఒకసారి ఆగి వెళ్లిపోయారు.

దూరంగా కుష్ఠువాళ్లు డబ్బుల్ని డబ్బాలో ఎగరేస్తూ అంటిస్తామన్నట్లు అడ్డం వచ్చి పైసలు వసూలు చేస్తున్నారు. తోపుడు బండిలో మోసంబీలు రూపాయకు పదహారువంతున అయిపోతున్నాయి. సచ్చరటి పళ్లవాడు 'బారావా' అంటున్నాడు. 'ఒక్కరూ వచ్చి ఇయ్యరేం?' విసుక్కుంది.

ఎవడో పోకిరీ వెధవ టక్ చేసి వస్తూ ఆ పిల్లను కాలునుండి కండ్లవరకు సూదులు పొడిచినట్లు చూస్తూ ఇకిలించాడు. "టిఫిన్ బాక్సు జారిపోయిందా?" అన్నాడు జాలిగా. ఆ అమ్మాయి ప్రాణం లేచి వచ్చింది. ఎన్నాళ్లకెన్నాళ్లకు దొరికాడనుకొని 'ఔ'నన్నట్లు గడ్డం ఊగించింది. "నే నియ్యకేం?" వెటకారంగా ఒత్తి పలుకుతూ వెళ్లిపోయాడు. 'చచ్చిన చావైంది. ఈ సమయంలోనే కనక సరోజ పక్కని ఉంటే వాడి భరతం పట్టేదాన్నే!' అనుకుంది.

**పేవ్‌మెంట్ మీది పాత పుస్తకాల షాపులో** జనం పుస్తకాలు తిరగేసి మరగేసి చూస్తున్నారు. సాహిత్యం విలవ పేవ్‌మెంట్ల మీద పొరాడుతూంది. పందొమ్మిదో నంబరు బస్సు నాంపల్లి పోతూంది. ఆంగ్లో ఇండియన్ జంట చేతుల్లో చేతులు దూర్చి నడుస్తున్నారు. 'వాళ్లంత తెల్లగా ఉంటారేం? అది రాసుకున్న లిప్‌స్టిక్ బాగాలేదు. చొల్లు కారుతూన్నట్లుంది. తనకు లిప్‌స్టిక్ వేసుకోటం రాదు. సుమిత్రకు వచ్చు. అది ప్రతి నెల క్రాపు చేయించుకొంటుంది మగవాళ్లలాగా.' చుట్టూ చూసింది, ఆలోచనలోంచి తేరుకుంటూ ఇంతకూ ఎవరైనా వస్తారా రారా అన్నట్లు.

బట్టల దుకాణంలో మరో కొట్లు పేరు చూస్తూన్న పెళ్లాన్ని చూసి ఊపిరి సలపక బయటికి వచ్చాడో గెజెటెడ్. తెల్లటి చీరలో ఎర్రటి ఒళ్లు దాచుకొని ఎవరి కోసమో ఎదురు చూస్తూంది సింధీ అమ్మాయి. పంచాయతీ సమితి జీప్‌లో ఆడవాళ్లు ఎక్కడికో పోతున్నారు. ఆరటికాయ తొక్కమీద అంబాసిడర్ షూ వేసి పడబోయి పక్కవాణ్ణి వాటేసుకున్నా డెవడో. చొక్కా చినిగిందేమోనని చూసుకుంటున్నాడు అవతలివాడు.

హారేక్‌మాల్ చారానా బండి పోతూంది. పోతూన్న రిక్షాలోంచి జారిపడి పరుగులు తీస్తున్న బత్తాయిని పాకిస్తాన్ వాడేసిన బాంబులా విచిత్రంగా చూస్తున్నారు కొందరు. ఎవరో స్టూడెంట్సులా ఉన్నారు, వస్తూ ఆమెనూ, టిఫిన్ బాక్సునూ చూస్తూ "టిఫిన్ బాక్సా?" అన్నారు. ఆ పిల్లకు ఊఁ అవాలని ఉంది, కానీ వారి వెకిలి నవ్వులు చూసి గడ్డం ఊగించలేదు. "అయ్యో పక్షీ ఏది గతి" రాగం తీశాడొకడు. దెబ్బతిన్న లేడిలా చూసిం దా అమ్మాయి. కళ్లవెంట నీరు తిరిగింది. ఒక్కడూ సహాయం చెయ్యకపోగా పేవ్‌మెంట్ మీద చేరి వింత చూస్తున్నారు.

"ఆ అమ్మాయి టిఫిన్ బాక్సు వంగి తీసుకొంటుంది." ఒకడన్నాడు పక్కవాడితో.

"తీసుకోలేదని పందెం."

"తీసుకుంటుందని..."



పరదాల తియ గనాలు ఫోటో — [illegible]

"వంగలేదురా! రిక్షాలో కూర్చుంటేనే మూడు వంకర్లు తిరగాలి."

అవతలివాడికి బోధపరుస్తున్నాడు రెండోవాడు తన్ను చూస్తూ. సిగ్గుతో తలకాయ ఎక్కడ దాచుకోవాలో తోచక ఇబ్బంది పడుతూం దా పిల్ల. వాళ్ల మాటలు వింటూన్న ప్రతి ఒక్కడూ ఆమెకేసే చూస్తూ నవ్వుతున్నాడు. ఎవరూ వొంగి తీసి ఆమెకియ్యరు.

'పాపం, ఖర్మ' అనేటట్లు చూసి వెళ్లిపోతున్నారు. ఆమె వారిముందు దోషిలా కొంచెంసేపు నిలబడింది. తన గొడుగు. అది కుట్టినవాణ్ణి తిట్టుకుంది. తన చుట్టూ నిలబడి నాగరికత నవ్వుకుంటూంది. వాళ్ల కొంటె చేష్టల్ని, జాలి మాపుల్ని భరించలేక బొటనవేలితో భూమిని రాసింది. ఒక్కరు! అంతమంది నడయాడుతున్న ఆ మహాపట్టణంలో ఒక్కరూ తన టిఫిన్ బాక్సు అందియ్యటంలేదు. చివరికి నిరాశతో, దీనంగా చూసే బిడ్డణ్ణి ఏటికి అప్పగించి వెనక్కి తిరిగిన కుంతీదేవిలా, వెనక్కి చూస్తూ వెళ్లిపోయింది. జాలిగా ముఖం పెట్టి తనకేసే చూస్తూ వెలవెలబోతూన్న టిఫిన్ బాక్సును ఉద్దేశించి, "ఏం చేసేది? నీకూ నాకూ ఈనాటితో ఋణం తీరింది" అంది నిట్టూరుస్తూ. ఆమె గొంతులో గొంతు కలుపుతూ "వార్త లింతటితో సమాప్తం" అంటూ ముగించింది మంగమ్మ ★